# అనుభూతుల నీడలు

మన జీవితంలో కొన్ని కొన్ని సంఘటనలు బలవత్తరమైన ప్రభావాలను వదిలిపెట్టి భూతకాలపు తెరల వెనుకకు నిష్క్రమిస్తాయి. అలాటి ప్రభావాలు మన మనస్సులో అనుభవరూపంలో శాశ్వతంగా జ్ఞాపకం ఉంటాయి. ఒకరి అనుభూతి మరొకరికి సామాన్యంగానే కనిపించవచ్చు. అదే యింకొకరి జీవితంలో అనుభవానికి వచ్చినప్పుడు దానికి ప్రాధాన్య మిస్తారు.

కొన్ని సంవత్సరాలక్రిందట నా విద్యార్థి జీవితంలో జరిగిన ఒక సంఘటనవల్ల నేను పొందిన అనుభూతి మీ కందరికీ సామాన్యంగానే కనిపిస్తుంది. కాని అదే మీ జీవితాలలో కలిగినప్పుడు...?

* * *

కాలం: మూడు సంవత్సరాల భూతకాలం.

సమయం: మిట్ట మధ్యాహ్నం.

అట్టే జనసంచారం లేదు. బస్సుకోసం నిరీక్షిస్తున్నాను. నల్లటి తారురోడ్డుమీద తారు కరిగి, దానిమీద సూర్యరశ్మిపడి వింత రంగుల్ని సృజిస్తోంది. ఎండ తీవ్రత భరించలేక రావిచెట్టుమీద కాకి అప్పుడప్పుడు తడి ఆరిన గొంతుతో బాధగా, బద్ధకంగా అరుస్తోంది. దూరంనుంచి రెండెడ్ల బళ్లు వస్తున్నట్లు ఎడ్ల మెడపట్టీల మువ్వల శ్రావ్యనాదం సూచిస్తోంది. రాబోయే వేసవికాలానికి నాందిగా అవతరించిన యీ విచిత్ర ప్రకృతిని తిలకిస్తూ, మత్తుగా నిలుచున్నాను.

పరస్పర విజిగీషతో ఏదో కనిపించని దానికోసం శ్రమ నెరుగక పరుగులెత్తే యీ ప్రపంచం నిశ్శబ్దంగా, స్తబ్ధతతో నిద్రపోతోంది యీ మధ్యాహ్న సమయంలో.

ఈ ఆలోచనల్లో నే నుండగా, సన్నని గొంతు వెనుకనుంచి పిలిచింది "సార్..."

## ప. గోపీచంద్

మత్తుగా నిద్రపోయే మహారాజుగారిని వైతాళికులు పాడి నిద్రలేపినట్లు, యీ పిలుపు నన్ను జాగ్రదవస్థలోనికి మరో ప్రపంచంనుంచి యీ లోకానికి ఆహ్వానించింది.

బద్ధకంగా, వొళ్ళు విరుచుకొని వెనక్కి తిరిగి చూశాను. ఓ ఎనిమిదేళ్ల అమ్మాయి చిరిగిపోయిన పావడలోనుంచి, మాసిపోయిన కాయితం పేలిక ముందుకుచాచింది. అప్రయత్నంగా అందుకున్నాను. అర్థమైంది. ఆ కాగితం ఆమె హృదయసర్వస్వ నివేదిక! ఆ అమ్మాయి కళ్ళ నీడల్లోకి పరిశీలనగా చూశాను. లోకం సరిగా అర్థంకాని ఆ పసిపిల్ల బాధగా నావైపుచూసి, తల వొంచుకుంది. నన్ను సరిగా తలఎత్తి చూడలేని ఆమెను నేను పరిశీలనగా చూడడం యిష్టంలేక నేలమాపులు చూస్తూ మెల్లిగా అడిగాను

"ఏం చదువుతున్నావమ్మా?"

ఏదో అస్పష్టంగా గొణిగింది. ఆ గొంతు రోజుల తరబడి ఉపవాసాలు చేస్తేగాని వినిపించని హీనస్వరం.

"మరి ఇవాళ బడికి వెళ్లలేదేం?"

ఇదొక తెలివితక్కువ ప్రశ్న. కార్యానికి కారణం తెలిసికూడా వేసిన అనాలోచిత ప్రశ్న! ఆమె సమాధానం ముందే నాకు తెలుసు.

ఆ అమ్మాయి ఒకసారి తల ఎత్తి, నావైపు కొంచెం తీక్ష్ణంగా చూసి, ముఖం కిందికి దించేసుకుని వణకుతున్న గొంతుతో పొడిగా అంది.


"జీతం కట్టలేదు సార్. పేరు తీసేశారు."

నాలాగ అడిగిన ఎందరికో మామూలుగా, అలవాటుగా జవాబు చెప్పినట్లే నాకుకూడా చెప్పింది. ఇంక పనికిరాని ప్రశ్నలతో ఆ పసి మనస్సును వేధించడం యిష్టంలేక, డబ్బు ఆ అమ్మాయి చేతిలోపెట్టి బస్సువస్తే యింటికి వచ్చేశాను.

ఆ వేళ కాలేజీకి వెళ్లలేదు.

ఆ సాయంత్రం మా రామం వచ్చాడు మా యింటికి. పొద్దుటి సంఘటన వాడితో చెప్పాలనుకున్నా, చెప్పలేదు. కారణం ముందే మీకు చెప్పాను. "ఒకరి అనుభూతి మరొకరికి సామాన్యంగానే కనిపించవచ్చు. అదేయింకొకరి జీవితంలో అనుభవానికి వచ్చినప్పుడు దానికి ప్రాధాన్యమిస్తారు." ఈ సత్యమే నాకు వాగ్బంధంచేసింది. ఒకవేళ చెప్పినా యీ కథ రామం హేళనకు పాత్రమౌతుందన్నది నిజం. సానుభూతిని కోరి నేను చెప్పే యీ సంఘటన సులభంగా ఒక హేళనతో వాడు కొట్టిపారెయ్యడం నాకిష్టంలేదు.

"ఇలాటి వ్యక్తులు సంఘానికి చీడపురుగులు. వాటికోసం కోటివిద్యలు వీళ్ళకు బాగా తెలుసు. చదువుపేరుతో డబ్బుదండుకొని పొట్టపోసుకుంటుంటారు. నీలాటివాళ్లు వీళ్ల జిత్తులకు లొంగిపోయి డబ్బునీ, మనస్సుని పాడుచేసుకోడమే చివరకు మిగిలేది... కాబట్టి నువ్వు..." ఈ ధోరణిలో వాడు సలహాలాటి ఉపన్యాస మిస్తాడు. అది నాకు రుచించదు. అందుకే చెప్పడం విరమించుకున్నాను.



తెలవారి పోయాక మళ్ళీ యీ వూరు వచ్చాను. సాయంత్రం అలా వెళ్తుంటే ఏదో పరిచితమైన గొంతు నన్ను ఆపివేసింది. వెనక్కి తిరిగి చూశాను. మళ్లీ ఆ అమ్మాయే! చాలా కృశించిపోయింది. బాగా పాడు గైంది. పుట్టినప్పటినుంచీ దారిద్ర్యం, కష్టాలు ఆమె జీవితాన్ని నివాసంగా చేసు కోడంవల్ల మొహంలో దైన్యం ముద్రవేసుకుని కూర్చుంది. బెదురుతూ, బెదురుతూ నన్ను చూసి కాయితం ముందుకు చాచింది. మునుపటి కాయితం బాగా శిథిలావస్థలో వుండడంవల్ల! దాన్ని ఒక పలచటి అట్టమీద అతికించింది. దానిమీద పెన్సిలురాత చెరిగిపోయి అక్షరాలు అస్పష్టంగా వున్నాయి. ఆమె నన్ను గుర్తించలేదు. ఔను. ఆ పసిజీవితంలో ఆమెకు నాలాటివాళ్ళెందరు తటస్థపడ్డారో! వారి తిట్లనీ, నిందల్నీ, తిరస్కారాల్నీ, హేళనలనూ సహించడం అలవాటు చేసుకుంది. ఆ లేతవయస్సులోనే జీవితానుభూతులు ఆమెను లోకజ్ఞానంవైపు దారితీస్తున్నాయి. జాలిగా చూశాను. భయం ఆ విశాల నేత్రాల్లో లాస్యం చేసింది. నిట్టూర్చాను.

"స్కూల్లో చేరావా అమ్మాయీ?"

లేదని తల వూపింది. కారణం కోసం అన్వేషించడం అనవసరం.

"మీ యిల్లెక్కడ?"

అడగాల్సిన ప్రశ్నలు ఏమీ లేనప్పుడూ, త్వరగా తెమలనప్పుడూ మనం మామూలుగా వేసే అనవసర ప్రశ్నలలో ఇది వొకటి! దూరంగా మినుకు మినుకుమని గుడ్డి దీపాలు వెలిగే గుడిసెల వంక వేలు చూపింది. అటు పంవైతే దట్టంగా పొగమంచు కమ్ముకుంది. అందులో ఆ అమ్మాయి ఇల్లు ఏదో స్పష్టంగా నాకు తెలియలేదు.

"మీ నాన్న కేం పని?"

కొంచెం సేపు మొహం దించుకొని,

"నాన్న లేడు" అని బరువుగా అంది. లోతైన బావిలో మొయ్యలేనంత పెద్ద బండ రాయిని దొర్లిస్తే ఆ అగాథంలోనుంచి మనకు వినిపించే ఒక విధమైన గంభీర ధ్వని వంటిది ఆమె సమాధానం. నేను బాధపడ్డాను. ఆమె పసిమనస్సును గత విషాద సంఘటనలవైపు సింహావలోకనం చేయించానని పశ్చాత్తాప పడ్డాను. నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఆమె అంది:

"మా అమ్మా, అక్కా నేనూ వుంటున్నాం. మా అక్కకి చాలా జబ్బుగా వుంది మందుకోసం డాక్టరు దగ్గరికి వెళ్లితే, డబ్బివ్వనిదే మందివ్వనన్నారు. కార్పొరేషన్ ఆస్పత్రిలో మందిచ్చారు. కాని దానివల్ల ప్రయోజనం కనిపించలేదు." ఆపింది. ఉన్నట్టుండి, కట్టలు త్రెంచుకున్న ప్రవాహంలాగ భావురుమని ఏడుస్తూ,

"సార్, మా అమ్మే కనక చచ్చిపోతే మాగతి ఏమిటి సార్?" అంది. అదే! ఈ ఆలోచనే నాకు తట్టలేదు. ఔను, నిజమే!

"ఏమిటి"? అని నా హృదయం మళ్ళీ నన్నే ప్రశ్నించింది.

ఆమె వెక్కి వెక్కి ఏడుస్తూ,

"మా నాన్న చేసిన అప్పులకి, బాకీదార్లు మొన్న వచ్చి పెద్ద అలరిచేసి మా టైలరింగ్ మెషీను తీసుకుపోయారు. ఇంతకాలం అదే మాకు అధారం. ఇంక మాగతి ఏమిటి? దీనితో మా అమ్మ మరీ బెంగపడిపోయింది. మా అక్క ఎప్పుడూ దిగులుగా వుంటోంది."

పాపం! తన మనస్సులో చెలరేగే క్షోభ నంతా అప్పుడికి నివేదించినట్లు చనవుగా ఒక ముక్కూ, మొహం తెలియని అపరిచితునితో చెప్పుకుంటోంది! ఆమె బాధను అర్థం చేసుకో గలిగినా అసమర్థుణ్ని! కొన్ని కొన్ని విషయాలు మనకి బాగా అర్థమౌతాయి. అవి సత్వరపరిష్కారానికి ప్రేరేపిస్తాయి మన మనస్సుని. అయినా మనం వాటి పరిష్కారానికి పూనుకోం. ఇద్దకిస్తాము. ఈ దౌర్బల్యం నా పేదత్తికి కారణం. ఏదో జ్ఞాపకంవచ్చినట్లు, ఆ అమ్మాయి భుజంమీద చెయ్యివేసి,

"పద, మీయింటికి వస్తాను" అన్నాను.

ఆమె ఆశ్చర్యచకిత అయింది. ఆమె సంకోచాన్ని దూరం చేస్తూ,


"పాపం, మీఅమ్మ ఎలావుందో. ఆలస్యం చెయ్యకు. పద" అన్నాను ఆత్మీయతతో.

ఆ అమ్మాయి లేడిలాగ పరిగెత్తింది. ఆమెవెనుక తలవంచుకొని నడుస్తున్నాను. సందెచీకటి అలముకుంటోంది. గుడిసెలు సమీపించే కొద్దీ పొగమంచు దూరదూరాలకు గాలిలో కరిగిపోతున్నట్లు కనిపిస్తోంది. అక్కడక్కడ బండికాడెనుంచి తాత్కాలికంగా విముక్తిపొందిన ఎద్దులు బరువుగా, సంతోషంగా, స్వేచ్ఛతో వదిలే నిశ్వాసం 'బుస్సు' మని వినిపిస్తోంది. దూరంగా కొత్త వాళ్ళను దబాయించే అధికారస్వరంతో కుక్కల మొరుగూ, ఎక్కడిదో ఏదో కీచు గొంతు పాడే పాతకాలపు పాటా అస్పష్టముగా వినవస్తున్నది. ఆ అమ్మాయి ఒక గుడిసెలోకి దొగిసింది, అలవాటుగా ఎన్నో మలుపులు తిరుగుతూ. ఇంట్లోకి వెళ్ళబోతూ నావైపు బెదురుతూ, బెదురుతూ చూసింది. అడుగులో అడుగు వేసుకుంటూ లోపలికి వెళ్ళి నిల్చున్నాను. అంతా కటిక చీకటి. చిన్న గుడ్డిదీపం, అంత్యకాలం సమీపించే జీవిలాగ వెలగలేక వెలుగుతోంది. కటిక నేలమీద చావుబ్రతుకులతో ద్వంద్వ యుద్ధం చేస్తున్న రోగి బాధగా మూలుగుతూ పడివుంది. ఆ అమ్మాయి వాళ్ళ అమ్మకాళ్ల దగ్గర చతికిలబడి, తల్లివైపు ఆందోళనగా చూస్తోంది. ఒక చీకటి మూలలో స్త్రీవంటి ఆకారం జుట్టు విరబోసుకొని నిలబడి వుండడం చూసి, హఠాత్తుగా 'కెవ్వు'మని అరవబోయాను. నా భయాన్ని కనిపెట్టి, ఆ అమ్మాయి 'అరవ వద్ద'ని చేతితో సంజ్ఞ చేసింది. మధ్యమధ్య

ఆరోజుల్లో ఇలా జరిగివుంటే... (2)



"రాజకుమారు డేమవుతాడు? బ్రహ్మరాక్షసిని సంహరిస్తాడా? రాజకుమారిని చేబడతాడా?...మిగతా కథ వచ్చేఏడాది చదవండి..."



# ★ అనుభూతుల నీడలు ★

తోగి మాట్లాడే సంధిపేలాపన సంఘంలోని నాలాటి అసమర్థులకు పెట్టే శాపవాక్యాలో లేకపోతే తన మానసికా వేదనను భాషా రూపంలో వ్యక్తంచెయ్యలేక అలాగ తెలుపుతోందో. చాలాసేపు నిర్ణయించుకో లేక, ఆలోచన మానివేసి శిలావిగ్రహంలాగ నిలబడ్డాను. తరవాత, చాలాసేపు అయాక ఏదో తప్పుచేసి, శాపం తగిలినానిర్లక్ష్యంగా నవ్వుకుంటూ రంగంనుంచి నిష్క్రమించే పాషాణహృదయుడిలాగ బయటికి వచ్చేశాను! నా రాకపోకల్ని ఎవరూ గమనించినట్టే లేదు.

* * *

మా బంధువుల పెళ్ళినుంచి మళ్లీ యీ వూరు నెలరోజులయాక వచ్చాను. ఆ అమ్మాయినీ, ఆ యింటినీ ఎంత మరిచి పోవాలన్నా సాధ్యపడలేదు. సందడిగా పెళ్లింట్లో అందరూ కలకలలాడుతూంటే, ఏదో నేరం చేసిన అపరాధిలాగ మొహం చాటుచేసుకుని, అందర్నీ తప్పుకుంటూ తిరిగేవాణ్ని.

"ఏరా, మనస్సుని పట్నంలో వదిలి పెట్టి వచ్చావా?" అని చాలా మంది నవ్వారు. రాత్రి నిద్రపట్టనివ్వక ఆ అమ్మాయి దుఃఖిస్తూ "మా అమ్మచచ్చి పోతే మా గతి ఏమిటిసార్?" అనే గద్గద కంఠంతో నిలవేసి ప్రశ్నించేది! ఈ పెళ్ళికి వస్తే గతాన్ని మరిచిపోవచ్చుననుకున్నాను. కాని బలవత్తరమైన ప్రభావాన్ని కలిగించిన యీ సంఘటన, ప్రయత్న పూర్వకంగా తెచ్చిపెట్టుకునే నా ఆనందాన్ని ఓడించేది!

ఆ అమ్మాయి గురించి నేనెందుకు ఇంత విచారపడాలి? అని తర్కించుకునే వాణ్ని. కొన్ని కొన్ని భావాలు తర్కానికి లోబడకుండానే మన మనస్సులో పనిచేస్తూంటాయి. ఒక పెద్ద సంఘటన ఒక్కొక్కప్పుడు మనల్ని చలింపజెయ్యలేదు. కాని ఒక చిన్న సంఘటన ఒక్కొక్కప్పుడు మరచిపోలేనంత ప్రగాఢానుభూతిని మన హృదయాల్లో శాశ్వతంగా వదిలిపెట్టి గతంలోకి తప్పుకుంటుంది. మానవుడి మేధాసంపద, తార్కిక శక్తి యీ ప్రగాఢ ప్రభావాల కారణాన్ని నిర్ణయించలేవు, అందుకనే నా విషాదానికి కారణాన్ని అన్వేషించడం మానివేశాను.

ఈ వూరు వచ్చినరోజే ఆత్రుతతో ఆ అమ్మాయి యింటికి బయలుదేరాను. మునిమాపు. ఆ పరిసరాలు నాకు చిరకాలంనుంచి పరిచితమైనవే! నాకు అక్కడ గుడిసెలు కనిపించలేదు! నా కాశ్చర్యం కలిగింది. ఎవరో యిద్దరు కాలవగట్టుమీద కూర్చుని వుంటే అడిగాను. రెండుమూడుసార్లు అడిగితే నేగాని చెప్పలేదు. వాళు ఎవరో ఆస్థలం కొన్నారట. అక్కడవుండే గుడిసెల వాళ్ళని ఆచోటువదిలి వెళ్ళిపోవాలని నోటీసిచ్చారట. ఆతరువాత నేనడిగే ప్రశ్నలు వాళ్ళని కాదన్నట్టు వూరుకున్నారు. అలాగ జరుగుతుందని నేనుకోలేదు. తల చేత్తో పట్టుకొని అక్కడ పడిపోయిన మొండిగోడ నానుకుని కూలబడిపోయాను. అలాగ ఎంతసేపు, వున్నానో నాకు తెలియదు. ఎగిరిపోయే ఒక గబ్బిలం కాళ్ళతో తన్ని నన్ను సమాధిలోనుంచి లేపింది. గుడ్డి వెన్నెలలో ఒక ముసలాయన నన్ను సమీపించి నా మొహంలోకి తొంగి చూశాడు.

"ఎవరు బాబూ?" అన్నాడాయన.

"నేను... నేనే!" లేచి వెళ్ళిపోబోయి, ఆగి ఆశగా అడిగాను.

"ఇక్కడ ఒక చిన్నఅమ్మాయి వుండేది ఆ అమ్మాయీ, వాళ్లూ ఏమయారు తాతా?".

ఆయన చుట్ట తాపీగా ముట్టించి అగ్గిపుల్ల వెలుతుర్లో నన్ను నిదానంగా చూసి అన్నాడు.

"వాళ్లాబాబూ, ఆ చదువుకునే పిల్లేనా? పాపం, వాళ్ళఅమ్మ పోయిందిగా. ఆపిల్లలిద్దరూ ఎక్కడికి వెళ్ళిపోయారో తెలీదు" అని వెళ్ళిపోతూ, ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలాగ దారిలో ఆగి కంఠస్వరాన్ని తగ్గించి, రహస్యం చెబుతున్నట్లు అన్నాడు:

"శవాన్ని మొయ్యడానికి కూడా ఎవరూ రాలేదు పాపం. బాబూ ఇదంతా వాళ్ళ కర్మ! కర్మని అనుభవించకుండా తప్పించుకునిపోవడం శ్రీరాముడికే సాధ్యం కాలేదు"...అంటూ వేదాంతి లాగ వెళ్ళిపోయాడు.

కర్మ! కర్మ!! ప్రతి విషయాన్నీ కర్మతో ముడిపెట్టి తృప్తి పడడం ఒక దురాచారమైపోయింది. లోకంలో జరిగే అన్యాయాలకూ, అధర్మాలకూ కూడా

(49-వ పేజీ చూడండి)




మీరు స్టేన్స్ ఎరుపు లేబిలు కాఫీ వాడితే అవి తాజా రుచి, వాసన ఇస్తుంది. ఎందువల్లననగా, అవి గాలి చోరని డబ్బాలలో మీకు లభిస్తుంవి.

Stanes

స్టేన్స్ ఎరుపు లేబిలు
శుద్ధమైన కాఫీకి చిహ్నం

½ పా, 1 పా, 3 పా.ల డబ్బాలలో లభించును

దీ యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్.

కోయంబత్తూరు, దక్షిణ ఇండియా.

THE PICK OF THE SOUTH

మెసర్సు కర్నూలు డిస్ట్రిబ్యూటర్లు: రాచమడుగు కృష్ణయ్య చెట్టి & సన్, జనరల్ మర్చంట్సు, కర్నూలు, ఫోన్: 46.

ఆదోని డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు. ఎం. హెచ్. గుప్త & కంపెనీ, జనరల్ మర్చంట్సు, పో. బా. నెం. 8. ఆదోని.

A1274

తీసుకుంటుందని శశికి ఉత్తి అనుమానం.

యామినీ కవిరాజు భార్య దొంగదీ కాదు, పిచ్చిదీ కాదు. మటిబొమ్మ కోసమనిఆ మెమీ ఆశపడదు. కాని నమస్కారం చేసి (చెట్టు కింద ప్రతిష్ఠించి ఉన్నది దైవశక్తి కలదై ఉంటుందనీ...) తల యెత్తేసరికి ఎదురుగా అంత పెద్దబొమ్మ కంటపడితే — అదే భగవంతుని ప్రసాదం అన్న ఆలోచన రావటంలో ఆశ్చర్యం ఏముంటుంది!

ఆ బొమ్మని ఇంకొంచెం చెట్టుదగ్గరగా త్రోసేసి, దీపంతీసుకుని, శశి మళ్ళీ ముందుకు వెళ్లాడు.

"కాస్త జాగ్రత్తగా అడుగుతీసి అడుగు వేసూ నడు నితాయీ! కిందపడి హోరూ ఒళ్ళంతా బురదవకుండా చూడు. అబ్బ ఎంత పాడుదారి," అన్నాడు.

కాయసుల వీధిలో రెండువైపులా ఉన్న వెదురు గుబుర్లలో దోమలు జుంయ్‌మంటున్నాయి. యామినీ కవిరాజు గొడ్లచావిడి వెనకాల మూడు నెలలనుంచీ కుప్ప వేసిఉన్న పేడ మురిగిపోయింది. దొరువులో ఏడాది నుంచీ అడివిలా పెరిగిన కలుపు మొక్కలు వాననీటికి మునిగి కంపుకొడుతున్నాయి.

ఇంకా రెండడుగులు వెళ్ళేసరికి హోరూ భార్యతో కాలు అక్కడికే వినిపించసాగాయి...

(ఇంకా వుంది)

## అనుభూతుల నీడలు

(12 వ పేజీ తరువాయి)

భారతీయుల కర్మ సిద్ధాంతమే కారణమైతే రోగులేనివాళ్ళు జీవించడం అనవసరం. వాళ్లకి యీ ప్రపంచం సరిపడదు.

తాత మాటలమీద నాలో నేను వ్యాఖ్యానించుకుంటూండగా దూరంగా నవ్వు వినిపించింది. కాలవ గట్టుమీద కూర్చున్న యిద్దరూ తాతతో,

"పాపం, ఇలాంటి ఏలయీ మా రాజులికి ఆ పిల్లల్ని కూడాల్సిన అవుసరమే టొచ్చిందో?"

ఛీ! మనస్ఫూర్తిగా ఒక వ్యక్తిమీద సానుభూతి చూపించడానికికూడా ఈ సంఘం అనుమతి నివ్వదు. అర్థం చేసుకోదు. హృదయం మీద చెవి ఆన్చి వినదు.

ఈ మొండి గోడలూ, యీ శిథిలాలూ మునుపు ఇక్కడవున్న వాళ్ల మొండి బతుకులకు స్మారక చిహ్నాలు. గుడ్డి వెన్నెలలో శ్మశానంవంటి యీ శిథిల రంగంమీద పిశాచాలు నాట్యం చేస్తున్నట్లు జుట్టు విరబోసుకుని గాలికి వెర్రిగా వూగే కొబ్బరిచెట్లూ, వికృతగానం చేసి గబ్బిలాలూ, నేనూ మిగిలిపోయాం. ఈ రంగంనుంచి మానవులందరూ ఎక్కడికో నిష్క్రమించారు. వాళ్ళ జీవితాలు అప్పుడే స్మృతి పథంలో 'చరిత్ర' రూపాన్ని పొందాయి. చివరకు మిగిలినవి ఈ పరిసరాలతో నాకు కలిగిన అనుభూతులకు సంబంధించిన నీడలు! ★

## ఆంధ్రా స్పోర్ట్స్ క్లబ్

(4-వ పేజీ తరువాయి)

ప్రముఖపాత్ర లభింపచేసినందుకు గర్వించి తృప్తిపడవచ్చు. శ్రీ సి. ఎన్. నాయుడు సి. కె. నాయుడుగారి కుమారుడు – వంటి వారి బలిమి లిమ సంస్థను పటిష్టం చేసినందుకు. ప్రవాసాంధ్రుల శక్తి సామర్థ్యాలను కేంద్రీకృతం చేసినందుకు గర్వించవచ్చు. అంతవరకే ఈ సంస్థ కార్యక్రమాలు పరిమితమైతే ఈ కలం ఇలా పరుగులిడదు : ఈ వ్యాసం ఇలా వ్రాయబడదు.

1957 వ సంవత్సరం డిసెంబర్ నెలలో తెలిసింది. ధనాభావంవల్ల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రంజీ ట్రోఫీ పోటీ ఆటలలో పాల్గొనలేక పోవచ్చునని, ఒక నెలలో, జనవరి నెలలో, పోటీలు, ప్రత్యర్థులు సామాన్యులు కారు : అంతకుముందు రెండేండ్ల క్రితం రంజీ ట్రోఫీ పోటీలో విజేతలు, మదరాసు క్రికెట్ సంఘంవారు. 'ఆంధ్ర స్పోర్ట్స్ క్లబ్' అధ్యక్షులు శ్రీ సాదత్ అలీఖాన్, పలువురు పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ ఆంధ్రులు కలిసి సమిష్టి పత్రికా ప్రకటన చేశారు. ఆంధ్ర క్రికెట్ సంఘానికి ధన సహాయం చేయవలసిందని ప్రభుత్వాన్ని, ప్రజలను అర్థించారు. వలభై ఎనిమిదిగంటలు గడవక పూర్వమే ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఐదు వేల రూపాయలు వార్షిక విరాళాన్ని ప్రకటించారు. ఢిల్లీ ఆంధ్రుల ఆశాభావం, ముఖ్యమంత్రి సహృదయత ఊరికే పోలేదు. 1958 జనవరిలో జరిగిన పోటీలలో మదరాసుపై ఆంధ్ర విజయం సాధించింది.

ఈ విధంగా ఢిల్లీతో హైదరాబాదు అన్ని విషయాలలో సహకరిస్తే ఎంత బాగుంటుంది?

భారతదేశంలో క్రీడారంగ అభివృద్ధి కార్యక్రమాలవిషయంలో భారతప్రభుత్వం చాలా ఉత్సాహం చూపిస్తోంది. నిజంగా క్రీడారంగాభివృద్ధిని ప్రోత్సహించే సంస్థలకు విరాళాలు అందచేస్తోంది. అంతర్జాతీయ క్రీడారంగంలో మన ఆటగాళ్ళు ఎందుకు విజయాలను సాధించలేకపోతున్నారో విచారించడానికి ఒక సంఘాన్ని నియమించడమే దీనికి తార్కాణం. ఆంధ్రప్రదేశ్‌లో సమర్థులైన ఆటగాళ్ళు లేకపోలేదు. హైదరాబాదు నగర పోలీసు ఫుట్‌బాల్ దళానికి ప్రభుత్వం సహాయం చెయకపోతే, ఆదళం సాధించిన విజయపరంపర సాధ్యమయ్యేదా?

సమర్థులు శక్తిమంతులైన ఆటగాళ్ళు భారత జాతీయపతాకను అంతర్జాతీయ రంగంలో నిలబెట్టాలనే కేంద్రప్రభుత్వం వాంఛిస్తోంది. "మీకు కావలసిన డబ్బు అడగండి; ఇస్తాం. కాని మీ రాష్ట్రప్రభుత్వానికి చెందిన స్పోర్ట్సు కౌన్సిల్ ద్వారా రావాలి మీ అభ్యర్థన" అంటుంది కేంద్రం. ఆంధ్రప్రదేశ్‌కి ఇంతవరకు స్పోర్ట్సుకౌన్సిల్ అంటూ ఏర్పడలేదు.

ఆంధ్రప్రదేశ్‌కి స్పోర్ట్సుకౌన్సిల్ కావాలని ఆంధ్ర స్పోర్ట్సు క్లబ్ అభ్యర్థించింది. ప్రప్రథమంలో క్రికెట్ కేంద్రసంస్థ మాజీ అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అధ్యక్షులు 'విజీ' ఈ అభ్యర్థనను సమర్థిస్తూ ప్రకటన చేశారు. ఆంధ్ర అథ్లెటిక్ అసోషియేషన్ ఒక ప్రకటన చేసింది. "ఇదుగో సాధించేస్తున్నాం" అన్నారు రాష్ట్ర విద్యామంత్రి– పదిహేను నెలల క్రిందట!

లండన్ బ్రిడ్జి క్రింద థేమ్సునీరు ప్రవహిస్తూనే ఉంది. గలగలా గోదారి, కృష్ణమ్మ బంగాళాఖాతం చేరుకొంటూనే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం మిగిలిన రాష్ట్రసంస్థలకు ఏటేటా సహాయం చేస్తూనే ఉంది. "కోడి, కుంపటి నాదగ్గరే ఉన్నాయి: ఎల్లా తెల్లారుతుందో చూస్తాను" అంటేమాత్రం లాభం?

క్రియారూపంలో ఆంధ్రులకి సహాయం చేయ పూనుకున్న సంస్థ ఆంధ్రా స్పోర్ట్సు క్లబ్. ప్రచారసాధనాలతో నిమిత్తం లేకుండా కృషిచేస్తూన్న సంస్థ. వ్యక్తులు, సంస్థలు కష్టించి పనిచేస్తే, ప్రచారం దానంతటదే వస్తుంది. దీనికి ఈ వ్యాసమే తార్కాణం. ★


పండిత డి గోపాలాచార్యులవారి

అరుణా

గర్భాశయ టానిక్

Diamond 1898 1958 Jubilee

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.